తెలుగు దినపత్రిక
# డైలీ రిపోర్ట్
DAILY REPORT




సంపుటి: 1 సంచిక: 57 పేజీలు: 4 ఎడిటర్ : బక్క రవీందర్ ప్రచురణ: తెలంగాణ శుక్రవారం 27-09-2023 వెల: 5/రూ -

# 30 రోజుల్లో డిజిటల్ హెల్త్‌కార్డులు

### రెనోవా కేన్సర్ సెంటర్ ప్రారంబోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి
### ఆ కార్డులో రోగి పూర్వ చికిత్సలు, వైద్య పరీక్షల సమాచారం
### పేదలకు అతితక్కువ ఖర్చుతో కార్పొరేట్ వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం
### సమర్థుడైన వ్యక్తి వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్నారని కితాబు

నల్లకుంట: రాష్ట్రంలోని తమ ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయానికి ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. మరో 30 రోజుల్లో ఫ్యామిలీ డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ (ఎఫ్‌డీహెచ్‌పీ) కార్డులను తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. నల్లకుంట ఓయూ రోడ్డులోని దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ ఆసుపత్రి ఆవరణలో కొత్తగా నిర్మించిన రెనోవా కేన్సర్ సెంటర్‌ను వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహతో కలిసి సీఎం రేవంత్ గురువారం ప్రారంభించారు. అనంతరం అక్కడి ఆడిటోరియంలో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ 4 కోట్ల మంది ప్రజల హెల్త్ ప్రొఫైల్‌ను డిజిటైజ్ చేయాల్సి ఉందన్నారు. ఆ హెల్త్ కార్డులో రోగి గత చికిత్సల వివరాలన్నీ ఉంటాయని..



2లో



## కఠిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోం

**తీర్పును సమీక్షించాల్సిన అవసరం లేదు**

**పరుష వ్యాఖ్యల తొలగింపు కోసం గుజరాత్ చేసిన అభ్యర్థనను తోసిపుచ్చిన కోర్టు**

న్యూఢిల్లీ: బిల్కిస్ బానో రేప్, కుటుంబసభ్యుల హత్య కేసు దోషుల మిగిలిన శిక్షా కాలాన్ని రద్దు(రెమిషన్) చేస్తూ గుజరాత్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని



## కార్మికులకు శుభవార్త.. కనీస వేతన రేట్లను పెంచిన కేంద్రం

**అక్టోబరు 1 నుంచి అమల్లోకి..**

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26: కేంద్ర ప్రభుత్వం కార్మికులకు శుభవార్త చెప్పింది. కార్మికులు ముఖ్యంగా అసంఘటిత రంగంలోని కార్మికుల కనీస వేతన రేట్లను



## జనసేనలో చేరిన బాలినేని

**సామినేని ఉదయభాను, కిలారి రోశయ్య కూడా..**

**కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించిన పవన్**

**మరికొందరు వైసీపీ నేతలూ చేరిక**

# గోదావరి.. అపార జలసిరి



### ఏటా సగటున 4,561.60 టీఎంసీల లభ్యత
### తాజా అధ్యయనంలో తేల్చిన కేంద్ర జలసంఘం
### 38 ఏళ్ల ప్రవాహాలను ఆధారంగా తీసుకుని అధ్యయనం..
### ఇప్పటివరకు చేసిన అధ్యయనాలు చెప్పినదానికన్నా అధికంగా
### నీటి లభ్యత ఉన్నట్లు వెల్లడి

2లో

అమరావతి: గోదావరిలో జలసిరులు అపారంగా ఉన్నాయని కేంద్ర జలసంఘం(సీడబ్ల్యూసీ) స్పష్టంచేసింది. ఏటా సగటున 4,561.60 టీఎంసీల లభ్యత ఉన్నట్లు తేల్చింది. గోదావరి నదీ పరీవాహక ప్రాంతం(బేసిన్)లో 1985%-%86 నుంచి 2022%-%23 మధ్య 38 ఏళ్ల ప్రవాహాలను ఆధారంగా చేసుకుని తాజాగా తాము నిర్వహించిన అధ్యయనంలో ఈ విషయం తేలిందని సీడబ్ల్యూసీ వెల్లడించింది. గోదావరిలో ఇప్పటివరకు ఏడుసార్లు నిర్వహించిన అధ్యయనాల్లో నిర్ధారించిన దానికంటే అధికంగా నీటి లభ్యత ఉందని ప్రకటించింది. దీనిపై అంతర్రాష్ట్ర జలవనరులు, బచావత్ ట్రిబ్యూనల్ సమయంలో పనిచేసిన సుదీర్ఘ అనుభవం గల ఇంజినీర్లు ఆశ్చర్యం వ్యక్తంచేస్తున్నారు. నీటి లభ్యతను శాస్త్రీయంగా అంచనా వేయాలంటే వందేళ్లు లేదా కనీసం 50 ఏళ్ల ప్రవాహాలను ఆధారంగా తీసుకోవాలని చెబుతున్నారు.



## ఫార్మాసిటీ రద్దు వెనుక వేల కోట్ల భూస్కాం

**సిరిసిల్లలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజం**

**ముఖ్యమంత్రి ఓ పిచ్చోడు.. నోటిఫికేషన్లు ఇవ్వకుండానే ఉద్యోగాలు ఇచ్చినం అంటాడు**

**రైతుల రుణాలు మాఫీ కాలేదు.. రైతు భరోసా ఇవ్వలేదు**

**కాంగ్రెసోళ్లను రైతులు తన్నేటట్లు ఉన్నారు**

**కొందరు అధికారులు కాంగ్రెస్ కార్యకర్తల్లా పనిచేస్తున్నారు**

హైదరాబాద్: ఫార్మాసిటీ రద్దు వెనుక రూ.వేల కోట్ల భూకుంభకోణం ఉందని మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఫార్మాసిటీ పేరిట సేకరించిన భూములను ఇతర రియల్ ఎస్టేట్ వ్యాపారాలకు వినియోగిస్తే చూస్తూ ఊరుకోబోమన్నారు. 14 వేల ఎకరాలను తాము సేకరిస్తే ఒక్క ఎకరం కూడా సేకరించకుండా సీఎం రేవంత్‌రెడ్డి ఫ్యూచర్ సిటీ, ఫోర్త్ సిటీ అంటూ..

2లో

2లో

# మంత్రి లోకేశ్ ప్రజా దర్బార్

**పార్టీ కార్యాలయంలో వినతిపత్రాలు స్వీకరణ**

**కాంట్రాక్టు నర్సుల సమస్యలు పరిష్కరించాలని కోరిన ఏపీ నర్సెస్ స్ట్రగుల్ కమిటీ**

**వైసీపీ హయాంలో దళితులపై జరిగిన హత్యాకాండపై విచారణ చేయాలన్న దళిత సంఘాల ఐక్య వేదిక**

విశాఖపట్నం: రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ గురువారం ఉదయం నగరంలోని పార్టీ కార్యాలయంలో ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం బుధవారం నగరానికి విచ్చేసిన ఆయన తొలిరోజు సీఐఐ సదస్సులో పాల్గొన్నారు. అనంతరం అదానీకి డేటా సెంటర్ నిమిత్తం మధురవాడ ప్రాంతంలో కేటాయించిన కొండను పరిశీలించారు.






# ఫార్మాసిటీ రద్దు వెనుక వేల కోట్ల భూస్కాం

ఫోర్‌బ్రదర్స్‌కు రియల్ ఎస్టేట్ దందా కోసం ఇవ్వాలని చూస్తున్నారని ఆరోపించారు. న్యాయమూర్తులు సైతం ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని కోరారు. రాజన్నసిరిసిల్ల జిల్లాలో గురువారం పలు కార్యక్రమా ల్లో పాల్గొన్న కేటీఆర్ సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. 'ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఓ పిచ్చోడు.. ఆయనకేం తెల్వదు.. ఒక్క నోటిఫికేషన్ ఇవ్వకుండానే 35 వేల ఉద్యోగాలు ఇచ్చినం అంటాడు.. 22 మంది నేతన్నలు ఆత్మహత్యలు చేసుకుంటే పట్టించుకోడు.. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే స్పందించడు. సిరిసిల్ల నేతన్నల ఉపాధి కోసం బతుకమ్మ చీర ల పథకాన్ని తెస్తే దాన్ని బంద్ చేసిండ్రు.. కేసీఆర్ కిట్లు లేవు.. రంజాన్ తోఫా లేదు.. క్రిస్మస్ కానుక లేదు. సిరిసిల్లకు ఏడేళ్లలో రూ.3,312 కోట్ల ఆర్డర్లు ఇచ్చి రూ.200 కోట్ల బకాయిలుంటే.. మేమే ఇస్తున్నామని పోజు లు కొడుతున్నారు. మళ్లీ మా ప్రభుత్వమే వస్తుందనే అంచనాతో డబుల్ బెడ్రూం ఇళ్లను కట్టి లబ్ధిదారులకు అందించలేకపోయాం. 1.65 లక్షల ఉద్యోగాలు ఇచ్చి కూడా చెప్పుకోలేకపోయాం' అని పేర్కొన్నారు. తనపై కోపం, పగ ఉంటే.. తనతోనే చూసుకోవాలి.. కానీ సిరిసిల్ల నేతన్నలను గోస పెట్టవద్దని కోరారు.

**రికవరీ చేస్తాం...**

రైతుల రుణమాఫీ కాలేదు.. రైతు భరోసా సీజన్ అయిపోయినా.. అందలేదు.. కాంగ్రెసోళ్లు ఊళ్లలోకి వెళ్తే రైతులు తన్నేటట్లు ఉన్నారని కేటీఆర్ దుయ్యబట్టారు. కొందరు అధికారులు ఆలిండియా సర్వీస్ స్థాయిలో ఉన్న వాళ్లు కాంగ్రెస్ కార్యకర్తల్లా పనిచేస్తున్నారని.. ఇష్టారాజ్యంగా పనిచేస్తే.. ఆర్డీ వో అయినా.. కలెక్టర్ అయినా.. వడ్డీతో స హా చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించా రు. రిటైరై వెళ్లిపోయినా జరిగిన నష్టాన్ని సంబంధిత అధికారి నుంచి రికవరీ చేస్తామని హెచ్చరించారు.

హైడ్రా పేరిట హైడ్రామా చేస్తున్నారని, తన అన్న తిరుపతిరెడ్డికి నోటీసులు ఇచ్చి వదిలేశారని, అదే పేదోళ్ల ఇళ్లను కూలగొడుతున్నారని ఆరోపించారు. మూసీ బాధితులకు డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తామంటున్న సీఎం ఒక్క ఇల్లు అయినా కట్టించాడా? అని ప్రశ్నించారు. సిరిసిల్లలో తనపై నాలుగుసార్లు ఓడిపోయిన వ్యక్తి ఎలాంటి ప దవి లేకపోయినా రేషన్ షాపులను అక్రమంగా అనుచరులకు కట్టబెట్టారన్నారు.

**హైకోర్టునూ మోసం చేస్తున్నారు...**

ఫార్మాసిటీ వ్యవహారంలో నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలతో పాటు రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానాన్ని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని కేటీఆర్ మండిపడ్డారు. 'ఎన్నికల ప్రచారంలో హైదరాబాద్ ఫార్మాసిటీని రద్దు చేసి రైతులకు భూమిని తిరిగి ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత వెంటనే ఫార్మా సిటీని రద్దు చేసింది. ఫార్మాసిటీ పేరు మార్చి ఫ్యూచర్ సిటీ, ఫోర్త్ సిటీ, ఆర్టిఫిషియల్‌ఇంటెలిజెన్స్ ఏఐ సిటీ అని రకరకాల కొత్త పేర్లను తెరపైకి తెచ్చి అతి పెద్ద కుంభకోణానికి స్కెచ్ వేసింది. ఫార్మాసిటీ విషయంలో హైకోర్టును, న్యా యమూర్తులను కూడా తప్పుదోవ పట్టించే విధంగా కోర్టులో ప్రభుత్వం అబద్ధాలు చెబుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఒక్క ఎకరం భూమి కూడా సేకరించకుండా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిటీ, ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీలను ఎక్కడ కడతారో చెప్పాలి'అని కేటీఆర్ నిలదీశారు.

## కార్మికులకు శుభవార్త.. కనీస వేతన రేట్లను పెంచిన కేంద్రం

పెంచుతున్నట్టు గురువారం ప్రకటించింది. జీవన వ్యయాలు పెరుగుతున్న నేపథ్యంలో ఆమేరకు కార్మికులకు ప్రయోజనం చేకూర్చే లక్ష్యంతో వేతనాలను సవరించినట్టు కార్మిక మంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. వేతన రేట్ల సవరణ వల్ల భవన నిర్మాణం, లోడింగ్-అన్‌లోడింగ్, వాచ్ అండ్ వార్డ్, స్వీపింగ్, క్లీనింగ్, హౌస్‌కీపింగ్, గనులు వంటి రంగాల్లోని కార్మికులు లబ్ధి చేకూరుతుందని తెలిపింది.కొత్త వేతన రేట్లు ఈ ఏడాది అక్టోబరు ఒకటోతేదీ నుంచి అమల్లోకి వస్తాయి. తాజా సవరణ అనంతరం 'ఏ' ఏరియాకు సంబంధించి నిర్మాణం, స్వీపింగ్, క్లీనింగ్, లోడింగ్, అన్‌లోడింగ్‌లో పనిచేసే నైపుణ్యం అవసరంలేని కార్మికులకు కనీస వేతనం రోజుకు రూ.783 (నెలకు రూ.20,358) ఉంటుంది. సెమీ స్కిల్డ్ కార్మికులకు రోజుకు రూ.868 (నెలకు రూ.22,568), నైపుణ్యం కలిగిన.. క్లరికల్, నిరాయుధ వాచ్‌మెన్‌కు రోజుకు కనీస వేతనాన్ని రూ.954 (రూ.24,804)కు పెంచారు. అధిక నైపుణ్యం కలిగిన, సాయుధ వాచ్‌మెన్‌కు రోజుకు కనీస వేతనం రూ.1,035 (నెలకు రూ.26,910) ఉంటుంది. ఇంతకుముందు ఈ ఏడాది ఏప్రిల్‌లో వేతన రేట్లను సవరించారు. కాగా రంగం, కేటగిరీలు, ఏరియాల వారీగా కనీస వేతన రేట్లకు సంబంధించిన సమాచారం వెబ్‌సైట్ ఛిజూఛి.జౌ్ర.జీ్న?లో అందుబాటులో ఉంది.

## ఏటీసీల్లో కొలువుల భర్తీకి కసరత్తు

**రాష్ట్రవ్యాప్తంగా 65 ఐటీఐలను ఏటీసీలుగా అప్‌గ్రేడ్ చేసిన ప్రభుత్వం**

**వాటిలో మంజూరైన పోస్టులు 2,033... ఖాళీలు 740కి పైమాటే**

**సరికొత్త ట్రేడ్‌లకు అనుగుణంగా అర్హతగల ఫ్యాకల్టీ నియామకానికి ప్రణాళిక**

హైదరాబాద్: నైపుణ్యాభివృద్ధి కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటీఐ)లను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్(ఏటీసీ)లుగా అప్‌గ్రేడ్ చేసిన నేపథ్యంలో వాటిలో ఉద్యోగ ఖాళీల భర్తీపై కార్మిక ఉపాధి కల్పన విభాగం దృష్టి సారించింది. దాదాపు పదేళ్లుగా ఐటీఐల్లో ఉద్యోగ నియామకాలు జరగకపోవడంతో దాదాపు 40 శాతం కొలువులు ఖాళీగా ఉన్నట్లు ఆ శాఖ వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో ఖాళీలను వీలైనంత త్వరగా భర్తీ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి గతవారం కార్మిక, ఉపాధి కల్పన శాఖపై సమీక్షలో ఆదేశించారు.

# 30 రోజుల్లో డిజిటల్ హెల్త్‌కార్డులు

(మొదటి పేజీ తరువాయి)

తద్వారా భవిష్యత్తులో ఆ వ్యక్తి ఏదైనా జబ్బు బారినపడితే పూర్వ చికిత్సలు, రోగ నిర్ధారణ పరీక్షలు, మందుల వివరాలను వైద్యులు కేవలం ఒక క్యూఆర్ కోడ్ ద్వారా తెలుసుకోవడానికి వీలవుతుందని వివరించారు. పేదలకు అతితక్కువ ఖర్చుతో కార్పొరేట్ స్థాయిలో మెరుగైన వైద్యం అందించాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అధికారంలోకి రాగానే తమ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కింద వైద్య ఖర్చును రూ. 10 లక్షలకు పెంచిన విషయాన్ని సీఎం గుర్తుచేశారు. సమర్థుడైన వ్యక్తి ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్నారని.. ప్రజలకు సేవ చేసేందుకు గుర్తింపు పొందిన ఎన్జీవోలతో త్వరలో మంత్రి దామోదర సమావేశం ఏర్పాటు చేస్తారన్నా రు. పేదలకు వైద్యం అందించడంలో దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ ఆసుపత్రి మరో అడుగు ముందుకు వేయడం అభినందనీయమని కొనియాడారు. కేన్సర్ వ్యాధికి వైద్య సేవలు అందరికీ అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని.. రెనోవా గ్రూప్ ఆఫ్ ఆసుపత్రులు ప్రజాసేవ చేసేందుకు ముందడుగు వేయడం అభినందనీయమని ప్రశంసించారు. ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాల్లో దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ సంఘం ప్రతినిధులు కూడా భాగస్వాములు కావాలని సీఎం కోరారు.

డీడీఎంఎస్ స్పోర్ట్స్ స్కూల్‌కు అనుమతి ఇస్తాం..

దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ మహిళా సభ (డీడీఎంఎస్) ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటుకు అనుమతులు ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. అలాగే ఓయూ ఆవరణలోని డీడీఎంఎస్ విద్యాసంస్థ స్థలంలో కొంతభాగం రోడ్డు విస్తరణలో పోయిందని ట్రస్ట్ ప్రతినిధులు తన దృష్టికి తెచ్చారని.. ఆ పక్కనే ఓయూ స్థలం ఉంటే డీడీఎంఎస్‌కు ఇవ్వడానికి వీలవుతోందో లేదో అధికారులతో మాట్లాడతానని చెప్పారు. గతంలో కాసు బ్రహ్మానందరెడ్డి సీఎంగా ఉన్నప్పుడు డీడీఎంఎస్‌కు నాటి ఎంసీహెచ్ ద్వారా ఇచ్చిన పన్ను మినహాయింపులను తిరిగి కొనసాగించే విషయమై సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామన్నారు.

రాష్ట్రంలో కేన్సర్ కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయని.. కానీ చివరి దశలోనే కేసులు బయటపడుతున్నాయని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చెప్పారు. తొలి దశలోనే కేన్సర్ వ్యాధిని నిర్ధారించి చికిత్సలు అందించేందుకు వీలుగా త్వరలో జిల్లా స్థాయిలో దశలవారీగా కేన్సర్ సెంటర్లను ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, మాజీ ఎంపీ వి.హనుమంతరావు, రెనోవా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ ఎండీ శ్రీధర్‌రెడ్డి పెద్దిరెడ్డి, డీడీఎంఎస్ చైర్మన్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# గోదావరి.. అపార జలసిరి

బేసిన్‌లో కొంతకాలం అధిక వర్షపాతం కురవడం... ఆ సమయంలో ఒకేసారి గరిష్ఠంగా వరద రావడం తదితర కారణాల వల్లే గోదావరిలో నీటి లభ్యత పెరగడానికి కారణమని నీటిపారుదలరంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. దేశంలో రెండో అతి పెద్ద నది గోదావరి. మహారాష్ట్రలోని పశ్చిమ కనుమల్లో నాసిక్ వద్ద త్రయంబకేశ్వర్‌లో సముద్రమట్టానికి 1,067 మీటర్ల ఎత్తులో జన్మించిన గోదావరి... మహారాష్ట్ర, తెలంగాణ ఆంధ్రప్రదేశ్‌లలో 1,465 కిలో మీటర్ల దూరం ప్రయాణిస్తుంది. ఏపీలోని డాక్టర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంతర్వేది వద్ద బంగాళాఖాతంలో కలుస్తుంది.గోదావరికి ప్రవర, పూర్ణ, మంజీర, పెన్‌గంగ, ప్రాణహిత, ఇంద్రావతి, శబరి, సీలేరు ప్రధాన ఉప నదులు. గోదావరి నదీ పరివాహక ప్రాంతం (బేసిన్) మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, పుదుచ్చేరిలలో 3,12,812 చదరపు కిలోమీటర్ల పరిధిలో విస్తరించింది. ఇది దేశ భౌగోళిక విస్తీర్ణంలో 9.5 శాతంతో సమానం. సీడబ్ల్యూసీ తాజా అధ్యయనంలో ముఖ్యాంశాలు ఇవీ..

' గోదావరిలో 1985%-%86 నుంచి 2022%-%23 వరకు ఏటా సగటున 4,561.60 టీఎంసీల లభ్యత ఉంది. ' 2013%-%14లో గరిష్ఠంగా 8,664.82 టీఎంసీల లభ్యత ఉండగా... 2009%-10లో నీటి లభ్యత కనిష్ఠంగా 2,066.62 టీఎంసీల లభ్యత ఉంది. ' బేసిన్‌లో సగటున 1,167 మి.మీ. వర్షపాతం కురుస్తుంది. దీనివల్ల గోదావరిలో ఏటా సగటున 12,869.74 టీఎంసీల ప్రవాహం ఉంటుంది. 1994%-%95లో గరిష్ఠంగా 1,484 మి.మీ.ల వర్షపాతం కురవడం వల్ల ఆ సంవత్సరంలో గరిష్ఠంగా 17,054.89 టీఎంసీల ప్రవాహం ఉంది. 2015%-%16లో బేసిన్‌లో కనిష్ఠంగా 914 మి.మీ.ల వర్షపాతం కురవడం వల్ల ఆ సంవత్సరంలో గోదావరిలో కనిష్ఠంగా 9,608.43 టీఎంసీల ప్రవాహం ఉంది.

# జనసేనలో చేరిన బాలినేని

అమరావతి,: కొత్తగా పార్టీలోకి వచ్చేవారంతా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, పల్లెపల్లెకూ జనసేన సిద్ధాంతాలను తీసుకెళ్లాలని జనసేన అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచించారు. ప్రకాశం జిల్లాకు చెందిన వైసీపీ సీనియర్ నేత, మాజీమంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ మాజీ విప్ సామినేని ఉదయభాను, మాజీ ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య గురువారం జనసేనలో చేరారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో పవన్ పార్టీ కండువాలు కప్పి వారిని సాదరంగా ఆహ్వానించారు. వారితోపాటు విజయనగరం జిల్లాకు చెందిన వైసీపీ యువజన విభాగం విక్రమ్, ఉమ్మడి విజయనగరం జిల్లాకు చెందిన అవనపు భావన కూడా పార్టీలో చేరారు. చేరికల అనంతరం పార్టీ కార్యాలయం వెలుపలకు వచ్చిన పవన్‌ను కార్యకర్తలు భారీ గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ హరిప్రసాద్, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఇతర నేతలు పాల్గొన్నారు.




# మంత్రి లోకేశ్ ప్రజా దర్బార్

(మొదటి పేజీ తరువాయి)

ఆ తరువాత ఉమ్మడి జిల్లాకు చెందిన కూటమి ప్రజా ప్రతినిధులతో రాడిసన్ హోటల్‌లో సమావేశమై ఉక్కు కర్మాగారం సమస్యపై చర్చించారు. అనంతరం పార్టీ కార్యాలయానికి చేరుకుని బస చేశారు. గురువారం ఉదయం సింహాచలం వెళ్లి వరాహ లక్ష్మీనృసింహస్వామి దర్శనం చేసుకున్నారు. అక్కడ నుంచి తిరిగి పార్టీ కార్యాలయానికి చేరుకున్న లోకేశ్‌కు ఎంపీలు, ఎమ్మెల్యేలు, నాయకులు స్వాగతం పలికారు. వారితో కొద్దిసేపు మాట్లాడిన అనంతరం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు వినతులను స్వీకరించారు. కాంట్రాక్టు స్టాఫ్ నర్సుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీ నర్సెస్ స్ట్రగుల్ కమిటీ ప్రతినిధులు మంత్రిని కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. కాంట్రాక్టు విధానంలో డీఎంఈ, ఏపీవీవీపీ, ఎన్‌హెచ్‌ఎం విభాగాల్లో పనిచేస్తున్న నర్సులను రెగ్యులర్ చేయాలని కోరారు. పరస్పర అంగీకార బదిలీలు చేయాలని కోరారు. జర్నలిస్టులకు నాలుగు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించడంతోపాటు రిటైరైన వారికి పది వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని, కరోనాతో మృతిచెందిన వారికి పరిహారం అందించడంతోపాటు ఇతర సమస్యలను పరిష్కరించాలని జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు మంత్రిని కోరారు. అనకాపల్లి మండలం కోడూరులో ఎక్స్‌సర్వీస్‌మన్ కోటాలో తమ తండ్రికి కేటాయించిన 5.22 ఎకరాలను వైసీపీ అండతో కొందరు ఆక్రమించారని, విచారించి తగిన న్యాయం చేయాలని ఎస్.నాగమణి, జి.జయలక్ష్మి అనేవారు మంత్రిని కలిశారు. డీఎస్సీ 2008లో ఎంపికై నష్టపోయిన అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరుతూ ఏపీ వెలుగు టీచర్స్ ఫెడరేషన్ ప్రతినిధులు విజ్ఞప్తిచేశారు. రష్యాలో వైద్య విద్య అభ్యసిస్తున్న తమ పిల్లలకు ఎన్‌టీఆర్ విదేశీ విద్యా దీవెన కింద బీసీ ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్ మంజూరుచేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు విజ్ఞప్తిచేశారు. విద్యుత్ బిల్లు 300 యూనిట్లు దాటిందనే కారణంతో గత వైసీపీ ప్రభుత్వం నిలిపివేసిన ఇంజనీరింగ్, డిగ్రీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని విస్తృత దళిత సంఘాల వేదిక ప్రతినిధులు కోరారు. ఎయిడెడ్ పాఠశాలలు, కళాశాలలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని, గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన దళితుల హత్యలు, దాడులపై సమగ్ర విచారణ జరిపి దోషులను శిక్షించాలని దళిత సంఘాల ఐక్యవేదిక ప్రతినిధులు కోరారు. డాక్టర్ సుధాకర్, ఎమ్మెల్సీ అనంతబాబు చేతిలో హత్యకు గురైన సుబ్రహ్మణ్యం, కిరణ్‌కుమార్ హత్య, కోడికత్తి శ్రీను కేసులను ఈ సందర్భంగా వారు మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఆయా సమస్యలను పరిష్కరిస్తామని ఈ సందర్భంగా మంత్రి వారికి హామీ ఇచ్చారు. అనంతరం నాయకులు, నేతలతో మంత్రి వివిధ అంశాలపై చర్చించారు. మంత్రితో ఫొటోలు దిగేందుకు నాయకులు, కార్యకర్తలు ఉత్సాహాన్ని చూపించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, కోండ్రు మురళీమోహన్, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడుతోపాటు పలువురు నాయకులు ఉన్నారు.

## కఠిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోం

తప్పుబడుతూ గత తీర్పులో తాము చేసిన పరుష వ్యాఖ్యలను తొలగించబోమని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టంచేసింది. కోర్టు వ్యాఖ్యానాల తొలగింపు అంశాన్ని పునర్‌సమీక్షించాలంటూ గుజరాత్ ప్రభుత్వం పెట్టుకున్న పిటిషన్‌ను సుప్రీంకోర్టు జడ్జీలు జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌ల ధర్మాసనం తోసిపుచ్చింది. " రివ్యూ పిటిషన్‌లో ఎలాంటి పస లేదు. గతంలో తీర్పు సందర్భంగా మేం చేసిన వ్యాఖ్యానాల్లో ఎలాంటి తప్పు లేదు. ఈ కోణంలో గత తీర్పును సమీక్షించాల్సిన అవసరం లేదు" అని కోర్టు స్పష్టంచేసింది. దోషులు రెమిషన్‌పై నిర్ణయం తీసుకునే హక్కు గుజరాత్‌కు ఉంటుందని 2022 మేలో సుప్రీంకోర్టులోని మరో బెంచ్ చెప్పడంతోనే తాము తుది నిర్ణయం తీసుకున్నామని గుజరాత్ ప్రభుత్వం వాదించింది. అయితే మహారాష్ట్రలోని సీబీఐ కోర్టులో కేసు విచారణ జరిగినందున రెమిషన్‌పై నిర్ణయం తీసుకునే అధికారం మహారాష్ట్ర ప్రభుత్వానికి మాత్రమే ఉంటుందని, ఆ అధికారాన్ని గుజరాత్ బలవంతంగా లాక్కుందని, తన విచక్షణాధికారాన్ని దుర్వినియోగం చేసిందని సుప్రీంకోర్టు తీర్పు చెప్పడం తెల్సిందే. 11 మంది దోషుల రెమిషన్‌ను రద్దుచేస్తూ సుప్రీంకోర్టు ఈ తీర్పు వెలువరించింది. గోద్రాలో రైలు దహనం ఉదంతం తర్వాత 2002లో గుజరాత్‌లో ముస్లింలపై దాడుల సందర్భంగా ఐదునెలల గర్భిణి అయిన బిల్కిస్ బానోను రేప్ చేసి, ఆమె మూడు నెలల కూతురుసహా ఏడుగురు కుటుంబసభ్యులను ఈ 11 మంది చంపేయడం తెల్సిందే.



## ఎఫ్ టి ఎల్ పరిధిలో అడ్డగోలుగా నిర్మాణాలు అనే కథనానికి స్పందించిన అధికారులు

# చెరువులో నిర్మించిన భారీ భవనం కూల్చివేత



3 డైలీ రిపోర్ట్ ఆదివారం 22-09-2023 తెలంగాణ జిల్లాలు

ఎఫ్ టి ఎల్ పరిధిలో అడ్డగోలుగా నిర్మాణాలు

కబ్జాదారులకు వంతపాడుతున్న కొందరు అధికారలు

సెల్లార్ లో ఒక్కసారిగా నీరు ఉబికి పైకి రావడంతో వెలుగులోకి

ప్రమాదకరంగా మారిన.. ఫామ్ హౌస్ , స్విమ్మింగ్ పూల్

హైడ్రా దెబ్బకు అడ్డగోలు ఆక్రమణలు, హద్దుమీరిన నిర్మాణాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. ప్రకృతికి కూడా హైడ్రాకు అండగా ఉంటుంది అన్నట్టుగా వర్షాల ప్రభావంతో చెరువులను ఆక్రమించి కట్టిన నిర్మాణాలు బయటపడుతున్నాయి.తాజాగా కుతుబ్ షాయిపేట్ గ్రామ శివారులో 93 సర్వేనంబర్ లో ఉన్న ఈ చెరువు మూడు ఎకరాలమ ఎఫ్ టీఎల్ భూమిని ఆక్రమించి బహుళ అంతస్తుల భవనాలు నిర్మించారు.



**సంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్ 26:** సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలంలోని పెద్ద చెరువు సర్వే నంబర్ 93 కుషాయిపేట్ గ్రామం లో నిర్మించిన భారీ భవనాన్ని రెవెన్యూ అధికారులు డిటోనేటర్ల సహాయంతో కూల్చివేశారు ఈ భవనం దాదాపు కొన్ని సంవత్సరాల క్రితం ఎఫ్ టి ఎల్ పరిధిలో నిర్మించినట్టుగా తెలుస్తోంది. డైలీ రిపోర్ట్ లో అక్రమంగా చెరువులో ఎఫ్ టి ఎల్ పరిధిలో నిర్మాణాలను అనే కథనాలకు ద్వారా వెలికి రావడం జరిగింది. ఇట్టి నిర్మాణాన్ని పటాన్చెరుకు చెందిన ఓ వ్యక్తి నిర్మించినట్టుగా సమాచారం. దీనికి స్పందించి పెద్ద చెరువులో నిర్మించిన భవనాన్ని అధికారులు కూల్చివేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు విలేకరులతో మాట్లాడుతూ... చెరువులు కుంటలు ప్రభుత్వ భూములు, వాగులు, వంకలు, కబ్జాకి గురి చేసినట్లయితే ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదన్నారు .



### కూల్చివేతలో అపశృతి ... హోమ్ గార్డ్ తలకు గాయాలు

సంగారెడ్డి జిల్లా మల్కాపూర్ చెరువు మధ్యలో అక్రమంగా నిర్మించిన ఇంటిని రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు కూల్చివేశారు. చెరువు నీటి మధ్యలో నిర్మించిన భవనాన్ని బ్లాస్టింగ్ చేసే క్రమంలో భవనం నుంచి ఒక్కసారిగా ఒక రాయి స్పీడ్ గా వచ్చి సమీపంలో నిలబడి వున్న హోంగార్డు గోపాల్‌కు తగిలింది. దీంతో గోపాల్ ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. తన తలపై నుంచి తీవ్రంగా రక్తం కారడంతో అధికారులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. గోపాల్ పరిస్థితి నిలకడగానే ఉందని భయాందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. ప్రథమ చికిత్స అందిస్తున్నట్లు వెల్లడించారు.




## ఆటపాటలతో వాసవి ఒకేషనల్ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుక

**శంకర్‌పల్లి: సెప్టెంబర్ 26: (డైలీ రిపోర్ట్):** వాసవి ఒకేషనల్ జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని సిటిజన్ గార్డెన్ లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్వరాజ్ హాస్పిటల్ డాక్టర్ వినయ్, కళాశాల ప్రిన్సిపాల్ రామచందర్, కరస్పాండెంట్ ప్రియాంక హాజరై విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను ఎంపిక చేసుకొని వాటిని సాధించడానికి నిరంతరం కృషి చేయాలని, అలాగే పోటి ప్రపంచంలో విద్య తో పాటు అన్ని రంగాల్లో రాణించినప్పుడే చదివిన చదువుకు సార్ధకత ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో లిటిల్ స్టార్ స్కూల్ కరస్పాండెంట్ సంజిత్ కుమార్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అనంతరెడ్డి పాల్గొన్నారు.

## గాదె వాగులో గూడ్స్ ఆటో బోల్తా


### మానవత్వంతో గుంతలు పూడిచినమహిళ



**మహబూబాబాద్ జిల్లా:** కొత్తగూడ మండలంలో ఉదయం నుండి ఉరుములు మెరుపులతో కురిసిన వర్షానికి... గాదె వాగు నీరు ప్రధాన రహదారిపై గల కల్వర్టుపై నుండి ప్రవహిస్తుండడంగా... నీటిలో ఉన్న గొయ్యి కనపడకపో వడంతో ఐరన్ లోడ్ తో వెళ్తున్న ఆటో అదుపుతప్పి బోల్తా ఒకరికి స్వల్ప గాయాలు. సంఘటన కొత్తగూడ మండల కేంద్రం చెందిన ఎస్.కె కాశీం మాలి ఐరన్ షాప్ తాను ఆటోలో ఐరన్ పైపులు తీసుకొని వస్తుండగా గాదె వాగు వద్ద నీరు ప్రవహించడంతో గుంత ఏర్పడకపోవడంతో ఆటొ బోల్తా పడింది. ఆయన భార్య అలిమ కి గాయం తొబాధపడుతున్న ఇలాంటి సంఘటన మరి ఎవరికైనా రాత్రిపూట జరుగుతే ఇబ్బందిగా ఉంటుందని మానవత్వంతో భార్యాభర్తలిద్దరూ ఆ గుంతను పూడ్చారు. ...అటు వెళ్లే ప్రయాణికులు అభినందించారు

## వరద బాధితులందరికీ నష్టపరిహారం చెల్లించాలి

### బిజెపి పార్టీ కోదాడ అసెంబ్లీ కన్వీనర్ కనగల నారాయణ




**అనంతగిరి,సెప్టెంబర్26,(డైలీ రిపోర్ట్):** ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా అనంతగిరి మండల పరిధి లో ని గోండ్రియాల,కిష్టాపురం,చనుపల్లి గ్రామాలలో వరద నీరు పోటెత్తడంతో చాలా కుటుంబాలు నిరాశ్రయులయ్యారు.ఈ క్రమంలో ప్రభుత్వం పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించి వరద బాధితుల కుటుంబాలను నివేదిక రూపంలో కలెక్టర్ కు అందించి వారికి నష్టపరిహారం చెల్లించే కార్యక్రమాన్ని చేపట్టింది.కానీ ఈ నష్టపరిహారం వరద బాధితులకు పూర్తిస్థాయిలో అందలేదని కొంతమంది బాధితులకు మాత్రమే నష్టపరిహారం అందడంపై గోండ్రియాల గ్రామ బిజెపి నాయకులు జల్లా నరసింహారావు ఆధ్వర్యంలో సుమారు 30 కుటుంబాలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ కోదాడ నియోజకవర్గ బిజెపి పార్టీ అసెంబ్లీ కన్వీనర్ కనగల నారాయణ ఆధ్వర్యంలో బాధితులతో కలిసి గురువారం అనంతగిరి తహసిల్దార్ హిమబిందుకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కనగాల నారాయణ మాట్లాడుతూ ఏ విధంగా సర్వే నిర్వహించారో అర్థం కావడం లేదన్నారు.అధికార పార్టీ ఓ వర్గం నాయకులకు అనుకూలంగా ఉన్న వ్యక్తులకు మాత్రమే నష్టపరిహారం చెల్లించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయని,ప్రభుత్వం పునరాలోచించి పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించి నిరాశ్రయులైన నిజమైన లబ్ధిదారులకు నష్టపరిహారం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు.ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల సూర్యాపేట జిల్లా కన్వీనర్ వంగవీటి శ్రీనివాసరావు,బిజెపి పార్టీ మండల ఉపాధ్యక్షులు జల్లా నరసింహారావు,జల్లా జనార్దన్ రావు,బాధిత కుటుంబాలు తదితరులు పాల్గొన్నారు.



## వెంకటగిరి పోలేరమ్మ జాతరలో వేమిరెడ్డి దంపతులు

### మంత్రులు కందుల దుర్గేష్, ఆనంతో కలిసి అమ్మవారిని దర్శించుకున్న ఎంపీ దంపతులు

### అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్ష



**నెల్లూరు , సెప్టెంబర్ 26 (డైలీ రిపోర్ట్):** దక్షిణ భారతదేశంలోనే అత్యంత ప్రాముఖ్యత కలిగిన వెంకటగిరి శ్రీ పోలేరమ్మ అమ్మవారి జాతర వైభవంగా జరుగుతోంది. గురువారం నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి దంపతులు వెంకటగిరిలో వేంచేసి ఉన్న శ్రీ పోలేరమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ముందుగా నేతలకు వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ స్వాగతం పలికారు.రాష్ట్ర టూరిజం శాఖ మంత్రి కందుల దుర్గేష్ , దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్న వేమిరెడ్డి దంపతులు ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారికి పసుపు కుంకుమ సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున అమ్మవారికి కందుల దుర్గేష్ పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సుభిక్షంగా ఉండాలని, నెల్లూరు, తిరుపతి జిల్లాలు అభివృద్ధిలో పోటీ పడాలని ఎంపీ వేమిరెడ్డి దంపతులు ఆకాంక్షించారు.

# తుక్కుగూడ నూతన మున్సిపల్ చైర్పర్సన్ గా బరిగాల హేమలత రాజు ఎన్నిక




**మహేశ్వరం, సెప్టెంబర్ 26:(డైలీ రిపోర్ట్):** అది నుంచి వివాదాస్పదంగా ఉన్న తుక్కు గూడ మున్సిపల్ చైర్మన్ పీఠంకోర్టు ఉత్తర్వులతో బీజేపీ కౌన్సిలర్ కి చైర్పర్సన్ గా బరిగలా హేమలత రాజు కి దక్కింది . రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం తుక్కుగూడ కొత్త మున్సిపల్ చైర్పర్సన్ గా బరిగాల హేమలత రాజు ఎన్నిక మొదటి నుంచి వివాదంగా మున్సిపల్ చైర్మన్ కుర్చీ అనూహ్యంగా కోర్టు ఉత్తర్వులతో బరిగల హేమ లత రాజు నీ వరించింది కోర్టు ఉత్తర్వులు ప్రకారం పదవీకాలం 3 నెలలు ఉన్నపటికి అనేక వివాదాలు నడుమ బీజేపీ కౌన్సిలర్ గౌడ సామాజిక వర్గానికి చెందిన బారిగల హేమ లత రాజుకి దక్కింది. మాజీ హోమ్ మంత్రి దేవేందర్ గౌడ్ అత్త గారి సొంత ఊరు సైతం తుక్కు గూడ కావడం విశేషం.



# సాక్షి విలేఖరి భూ కబ్జాలపై అధికారులకు గిద్దలూరు టిడిపి యూత్ నాయకులు అరుణ్ యాదవ్ ఫిర్యాదు

**గిద్దలూరు మండల సాక్షి విలేఖరి భూకబ్జా లపై గిద్దలూరు తహాశీల్దార్ , మునిసిపల్ కమిషనర్ కి ఫిర్యాదు చేసిన టీడీపీ యూత్ నాయకులు బోధనబోయిన అరుణ్ యాదవ్**





**గిద్దలూరు ,సెప్టెంబర్ 26 (డైలీ రిపోర్ట్):** ప్రభుత్వస్థలాన్ని కబ్జా చేసి రాజమహల్ లాంటి ఇల్లును నిర్మించుకున్న గిద్దలూరు సాక్షి విలేఖరి మునుగొండ్ల రాజ్ కుమార్ పై చర్యలు తీసుకోవాలని గిద్దలూరు మండల టీడీపీ యూత్ నాయకులు బోధనబోయిన అరుణ్ యాదవ్ తహాశీల్దార్ ,కమిషనర్ కి ఫిర్యాదు చేశారు , ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ సాక్షి విలేఖరి రాజ్ కుమార్ 16సెంట్ల స్థలాన్ని కబ్జా చేసి నాలుగు దొంగ పట్టాలు సృష్టించి తన తల్లి పేరు మీద 4 సెంట్లు తన భార్య పేరు మీద 4 సెంట్లు మరో ఇద్దరి పైన ఒక్కొక్కరి పై 4 సెంట్ల స్థలాన్ని సర్వే నెంబర్ .1173 అప్పటి గిద్దలూరు తహాశీల్దార్ ఇచ్చినట్లుగా పట్టాలను సృష్టించి అక్రమంగా ఇళ్ళు నిర్మించుకున్నప్పటికి అప్పటి వైసీపీ ప్రభుత్వంలో భూకబ్జా లు మునిసిపల్, రెవిన్యూ అధికారుల ను భయపెట్టి స్థలాన్ని ఆక్రమించాడు , ఇది ఇలా ఉండగా గిద్దలూరు మండలం పొదలకుంటపల్లె గ్రామానికి చెందిన నంద్యాల ఖాసీంవలి సదరు సాక్షి విలేఖరిరాజ్ కుమార్ పై ప్రభుత్వ స్థలంలో అక్రమంగా ఇల్లు నిర్మించడాని దాని పైన తగు చర్యలు తీసుకోవాలని అక్రమ ఇల్లు ని కూల్చాలని శ్రీయుత ఆంధ్రప్రదేశ్ లోకాయుక్తను ఆశ్రయించాడు శ్రీయూత లోకాయుక్త సదరు అక్రమ కట్టడం పైన విచారణకు ఆదేశించగా,అప్పటి ప్రకాశం జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు మార్కాపురం సబ్ కలెక్టర్ , గిద్దలూరు తహాశీల్దార్ ,మునిసిపల్ కమిషనర్ విచారణ జరిపి గిద్దలూరు మండల సాక్షి విలేఖరి రాజ్ కుమార్ దొంగ పట్టాలు సృష్టించి ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి ఇల్లు నిర్మించడాని ,అతను ఆ దొంగ పట్టాల లో వేసిన సర్వే నెంబర్ అసలు గిద్దలూరు లోనే లేదని తేల్చగా శ్రీయూత ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త సదరు అక్రమ కట్టడాన్ని కూల్చాలని అధికారుల కు ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ అధికారులు ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు అని .సదరు అక్రమ కట్టడం పైన ప్రస్తుతం ఎటువంటి ఇంజక్షన్ ఉత్తర్వులు లేనప్పటికీ ,దానిపైన స్టే ఉత్తర్వులు ఉన్నాయని అధికారుల ను మభ్యపెట్టి అతని అక్రమ కట్టడాన్ని కూల్చకుండా అడ్డుకుంటున్నాడు.ఇటువంటి కబ్జాలను వెంటనే కూల్చాలని జిల్లా కలెక్టర్ ,మార్కాపురం సబ్ కలెక్టర్ , గిద్దలూర్ రెవెన్యూ అధికారులను ,అలాగే గిద్దలూరు మునిసిపల్ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని విలేకరుల సమావేశంలో గిద్దలూర్ మండల టీడీపీ యూత్ నాయకులు బోధనబోయిన అరుణ్ యాదవ్ అధికారులను కోరారు.

# ఆర్థిక ఇబ్బందులు తాళలేక వివాహిత ఆత్మహత్య

## కామారెడ్డి జిల్లాలో విషాదం



**కామారెడ్డి బ్యూరో, సెప్టెంబర్ 26( డైలీ రిపోర్ట్):** ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఓ వివాహిత ఆత్మహత్య యక్నానికి పాల్పడగా చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన కామారెడ్డి జిల్లాలో చోటుచేసుకుంది. కామారెడ్డి జిల్లా తాడ్వాయి పోలీసుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. తాడ్వాయి మండలం కృష్ణాజివాడి గ్రామానికి చెందిన చాకలి సాయవ్వ(25) అనే యువతి అప్పుల బాధ భరించలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఈ విషయాన్ని చూసిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఆమెను కామారెడ్డికి తరలించగా అక్కడ ప్రాథమిక చికిత్స చేయించి రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఎల్లారెడ్డిపేటలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు చికిత్స పొందుతూ సాయవ్వ మృతి చెందినట్లు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు . సాయవ్వ భర్త సాయిలు బతుకుతెరువు కోసం అప్పుచేసి గల్ఫ్ దేశానికి వెళ్లారు. సాయవ ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ఇద్దరు పిల్లలను పోషించలేని స్థితిలో ఆమె రెండు రోజుల క్రితం పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడగా వెంటనే చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతురాలి భర్త సాయిలు గల్ఫ్ నుంచి వచ్చే వరకు అంత్యక్రియలు నిర్వహించమని కుటుంబ సభ్యులు చెప్పినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు

# దినకర్మకు హాజరై నివాళులర్పించిన కందుకూరు ఎమ్మెల్యే



**కందుకూరు అర్బన్, సెప్టెంబర్ 26(డైలీ రిపోర్ట్):** కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని చుట్టుగుంటలో గురువారం పట్టణ టిడిపి మాజీ అధ్యక్షుడు, పార్టీ సీనియర్ నాయకుడు కంద్రా మాల్యాద్రి తండ్రి సోమయ్య దశదినకర్మకు హాజరై నివాళులర్పించరు. కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు.అనంతరం కందుకూరు మండలం ఓగూరు గ్రామంలో ఒంగోలు డైరీ మాజీ చైర్మన్, పార్టీ సీనియర్ నాయకుడు చల్లా శ్రీనివాసరావు తల్లి లక్ష్మమ్మ దశదినకర్మకు హాజరై నివాళులర్పించారు. ఎమ్మెల్యే వెంట చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య , ఒంగోలు పార్లమెంటు టిడిపి అధ్యక్షులు మరియు రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన డాక్టర్ నూకసాని బాలాజీ , ఇతర ప్రముఖులు ఉన్నారు. అనంతరంకందుకూరు పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల టిడిపి అధ్యక్షులు నార్నే రోశయ్య, వలేటివారిపాలెం మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, పలువురు టీడీపీ నాయకులు హాజరై చల్లా శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# చిట్కుల్లో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

## వెట్టిచాకిరి చేతులతో బంధుకులు పట్టించి సమానత్వం కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ...

## ఆ మహనీయుల స్ఫూర్తితో తెలంగాణలో రేవంత్ రెడ్డి పాలన..

## నీలం మధు ముదిరాజ్.. చిట్కుల్లో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు.





పటాన్చెరు, డైలీ రిపోర్ట్సు, సెప్టెంబర్ 26: వెట్టిచాకిరి చేతులతో బంధుక్ లు పట్టించి నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని మెదక్ పార్లమెంట్ కాంటెస్టెడ్ కాంగ్రెస్ పార్టీ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని చిట్కుల్లోని ఐలమ్మ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రజక సోదరులతో కలిసి కేక్ కట్ చేసి జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ తెలంగాణ చరిత్ర మొత్తం త్యాగధనుల అమరత్వమేనని ఆ మహనీయుల ఉద్యమ స్ఫూర్తితోనే తెలంగాణలో ప్రశ్నించే తత్వం అలవడిందన్నారు.నిజాం నిరంకుశ పాలనలో శిథిలమైపోయిన బతుకులను బాగు చేయడానికి వెట్టి చాకిరికి వ్యతిరేకంగా దొరలు జమీందారుల చేతుల్లో బానిసలుగా మగ్గుతున్న బహుజనులకు స్ఫూర్తినిస్తూ నిజాంకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని అన్నారు.ఆనాడు బహుజనుల కోసం పోరాటం చేసిన ఆ మహనీయుల స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు పంచాలనే సంకల్పంతో వీరనారి సబ్బండ వర్గాల ప్రతినిధి చాకలి ఐలమ్మ కాంస్య విగ్రహాన్ని చిట్కుల్లో ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఆ మహనీయుల త్యాగఫలంతో వారు ఇచ్చిన స్ఫూర్తితో సిద్ధించిన తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆ మహనీయుల ఆశయాల కనుగుణంగా పరిపాలన కొనసాగిస్తుందన్నారు. ఆ మహనీయుల స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు అందించాలని సంకల్పంతో కోటి మహిళా యూనివర్సిటీ కి చాకలి ఐలమ్మ పేరుని పెట్టి ఆ వీరనారికి గుర్తింపునిచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.రేవంతన్న స్ఫూర్తితో సబ్బండ మరియు బడుగు బలహీన వర్గాల హక్కులకే పోరాడుతూ వారి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా నీలం మధు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు చాకలి వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి,వెంకటేశ్, మురళీ, రాజ్ కుమార్,ఆంజనేయులు,నారాయణ రెడ్డి, చాకలి సత్తయ్య, చాకలి కృష్ణ,చాకలి బాబు,నర్సింలు,యాదయ్య, కిషోర్,గోపాల్, రజక సంఘం సభ్యులు,తదితరులు, పాల్గొన్నారు.

# మెదక్ కలెక్టరేట్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

మెదక్ డైలీ రిపోర్ట్ , సెప్టెంబర్ 26: మెదక్ కలెక్టరేట్ కార్యాలయంలో గురువారం చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మెదక్ జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు కొండా సురేఖ, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, మెదక్ ఎంపీ రఘు నందన్ రావు లు ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ..భూమి కోసం, భుక్తి కొరకు, వెట్టిచాకిరి విముక్తి కొరకు సాగిన పోరాటంలో ఐలమ్మ కీలక పాత్ర పోషించారని అన్నారు. ఐలమ్మ ఆశయాల సాధనకు అందరం కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, రజకులు పాల్గొన్నారు.



# చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమం సందర్భంగా నివాళులు అర్పించిన ఫోరమ్ నాయకులు



సంగారెడ్డి అర్బన్ సెప్టెంబర్ 26: చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమం సందర్భంగా నివాళులు అర్పించిన ఫోరమ్ నాయకులు. తెలంగాణ వీర నారి చాకలి ఐలమ్మ 129 వ జయంతి సందర్భంగా ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి ఆధ్వర్యంలో సంగారెడ్డి లో ఐలమ్మ విగ్రహనికి పూల మాల వేసి నివాళులు అర్పించిన ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి నాయకులు ఈ సందర్భంగా ఫోరమ్ అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర మాట్లాడుతూ, నిజాం నిరంకుశ పాలనలో భూస్వాములు, పెత్తందర్ల అరాచకాల పై నిరు పేదలభూమి కోసం భూక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం. అహర్నిశలు పోరాటం చేసిన వీరనారి గా ఐలమ్మ అనేక పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచారని ఆమె ఆశయం సాధనకోసం నేటి పాలకులు కృషి చేయాలని అభివృద్ధి పేరుతో, మైనింగ్ పేరుతో నిరుపేదల పంట భూములు బలవంతగా సేకరించాటం తగదు అని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం మహిళా యూనివర్సిటీ కి ఐలమ్మ పేరును ప్రతి పాదించడాన్ని ఫోరమ్ స్వాగత్తిస్తుందని అన్నారు.ఇట్టి కార్యక్రమం లో ఫోరమ్ ఉపాధ్యక్షులు సజ్జద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి అమిదిపురం మహేష్ కుమార్, సహా కార్యదర్శి శ్రీకాంత్ కార్యవర్గ సభ్యులు సాయి వరాల బహుజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కోవూరు నియోజకవర్గంలో పర్యాటకాభివృద్ధికి తొలి అడుగు

### వివిధ అంశాలను పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ గారి దృష్టికి తీసుకువెళ్లిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

### సానుకూలంగా స్పందించిన మంత్రి...పరిశీలించి తగిన విధంగా చర్యలు తీసుకుంటామని హామీ





కోవూరు , సెప్టెంబర్ 26(డైలీ రిపోర్ట్):కోవూరు నియోజకవర్గంలో ఉన్న వివిధ ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు సహకరించాలని కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి రాష్ట్ర పర్యాటక శాఖమంత్రి కందుల దుర్గేష్ దృష్టికి తీసుకువెళ్లారు. వెంకటగిరి పోలేరమ్మ జాతరకు విచ్చేసిన మంత్రిని.. వెంకటగిరిలోని తెలుగుగంగ గెస్ట్ హౌస్‌లో మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి .. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారితో కలిసి వివిధ అంశాలపై ఆయనకు వినతిపత్రం అందించారు. కనిగిరి రిజర్వాయర్ సమీపంలో ఉన్న ప్రభుత్వ భూమిని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని మంత్రి కందుల దుర్గేష్ విన్నవించారు. అదేవిధంగా ఇందుకూరుపేటలో ఉన్న మైపాడు బీచ్ నుంచి కొత్త కోడూరు వరకు రహదారిని అభివృద్ధి చేయాలని కోరారు. దీని ద్వారా రెండు ప్రాంతాల మధ్య పర్యాటకం అభివృద్ధి చెందుతుందని ఆమె వివరించారు. అలాగే దక్షిణ భారత సబర్మతిగా పేరుగాంచిన పల్లిపాడులోని పినాకినీ గాంధీ ఆశ్రమాన్ని పర్యాటక కేంద్రంగా గుర్తించి అభివృద్ధికి నిధులు విడుదల చేయాలని కోరారు. ఈ గ్రామాన్ని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దత్తత తీసుకుని పలు అభివృద్ధి కార్యక్రమాలు చేశారని, దానికి తోడు రాష్ట్ర పర్యాటక శాఖ తరఫున ఆశ్రమాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఎమ్మెల్యే వినతులపై సానుకూలంగా స్పందించిన మంత్రి.. ఆయా ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

# రెండు పడక గదుల నిల నిర్మాణం పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

### వర్షాలు దెబ్బతిన్న రోడ్లు మరమ్మతులు చేపట్టాలి.

### అంగన్వాడి పాఠశాలలు, గురుకుల పాఠశాలలో అవసరమైన మరమతులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

### వివిధ ఇంజనీరింగ్ శాఖల అధికారులతో కలెక్టర్ క్రాంతి వల్లూరు సమీక్ష.



సంగారెడ్డి బ్యూరో, **సెప్టెంబర్ 26(డైలీ రిపోర్ట్):** జిల్లాలోని వివిధ ప్రాంతాలలో నిర్మిస్తున్న రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరం లో జిల్లాలోని వివిధ ఇంజనీరింగ్ విభాగాల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో నిర్మిస్తున్న రెండు పడక గదులు ఇండ్లు సకాలంలో పూర్తి చేసి ప్రభుత్వానికి అందించాలని గృహ నిర్మాణ శాఖ, ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లను కలెక్టర్ ఆదేశించారు. కట్టుబడి పూర్తికావస్తున్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం వేగంగా పూర్తి చేయాలన్నారు. నారాయణఖేడ్ డివిజన్లోని జూకల్ శివారు గ్రామంలో పూర్తిగా వస్తున్న రెండు పడక గదుల ఇండ్లను, జహీరాబాద్ డివిజన్ హెూతి. కె, గ్రామంలోని రెండు పడక గదుల ఇండ్లు వేగవంతం చేయాలన్నారు. రెండు పడక గదుల పనులు వేగవంతంగా పూర్తి చేయడానికి కావలసిన బడ్జెట్ ప్రతిపాదనలు సిద్ధం చేసి హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ కి పంపించాలని జిల్లా గృహ నిర్మాణ శాఖ మేనేజర్ శ్రీనివాస రావు ను ఆదేశించారు . జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాలు, వరదల కారణంగా దెబ్బతిన్న రోడ్లన్నీ వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఇంజనీరింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. అంగన్వాడి బిల్డింగ్స్ లలో టాయిలెట్స్, అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు వేగవంతం చేయాలన్నారు. పనులు పూర్తి చేసిన కాంట్రాక్టర్లు కు సకాలంలో బిల్లులు చెల్లించాలన్నారు. మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళా క్యాంటీన్లు వెంటనే ప్రారంభించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా ఎస్పీ కార్యాలయం, జిజిహెచ్, ఇంకా జనాలు రద్దీగా ఉండే ప్రాంతాల్లో క్యాంటీన్లు ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. మునిపల్లి మండలంలోని తహసీల్దార్ ఆఫీస్ , ఎంపీడీవో కార్యాలయం, రైతు వేదికల వద్ద ఉపాధి హామీ పథకంలో , సిసి రోడ్లు నిర్మాణ పనులను చేపట్టాలని గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఈ ఈ జగదీష్, జిల్లా గ్రామీణ భివృద్ధి అధికారిణి జ్యోతి, పి డి మెప్మా అధికారిణి గీత, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి అధికారులు, సంబంధిత శాఖల ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# మండలి సీట్లపై కమలం కన్ను

### త్వరలో రెండు టీచర్, ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు

### రెండైనా గెలిచేందుకు బీజేపీ కార్యాచరణ

హైదరాబాద్: త్వరలోనే జరగనున్న ఎన్నికల్లో మూడింటికి మూడు ఎమ్మెల్సీ స్థానాలను (రెండు టీచర్, ఒక గ్రాడ్యుయేట్) గెలుచుకుని సత్తా చాటాలని బీజేపీ భావిస్తోంది. ఈ ఎమ్మెల్సీ సీట్లలో పార్టీ గెలుపును ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని పనిచేయాలని నాయకులు, కార్యకర్తలకు పార్టీ ముఖ్యనేతలు దిశానిర్దేశం చేస్తున్నారు. ఇందుకు అనుగుణంగా ఇప్పటినుంచే టీచర్, గ్రాడ్యుయేట్ ఓటర్లను పెద్దసంఖ్యలో చేర్పించేలా కార్యాచరణ అమలుచేయాలని తీర్మానించింది. ఓటర్ల నమోదుకు దరఖాస్తులను పార్టీ ఇప్పటికే పెద్దసంఖ్యలో ముద్రించి సిద్ధం చేసింది. ఈ దరఖాస్తులను ఆయా జిల్లాలకు పంపించి టీచర్, గ్రాడ్యుయేట్ ఓటర్లను చేర్చేలా చర్యలు తీసుకోనున్నారు. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాలు (టీచర్స్, గ్రాడ్యుయేట్స్ చెరో సీటు), వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీ సీటుకు ఎన్నికలు జరగాల్సి ఉంది. ఈ ఎన్నికలు జరగనున్న జిల్లాల్లో.. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల నుంచి బీజేపీ 4 ఎంపీ, 7 ఎమ్మెల్యే సీట్లలో విజయం సాధించడం తెలిసిందే. ఈ జిల్లాల పరిధిలో ఎమ్మెల్సీ సీట్లను కూడా కచ్చితంగా గెలుపొందడం ద్వారా పార్టీ బలాన్ని నిరూపించాలని పట్టుదలతో పార్టీ నేతలున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల నమోదుకు పార్టీపరంగా ఒక ఇన్‌చార్జిని నియమించాలని నిర్ణయించినట్టు సమాచారం. గతంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ తరపున గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గ అభ్యర్థిగా సుగుణాకరరావు, టీచర్స్ అభ్యర్థిగా మోహన్‌రెడ్డి పోటీ చేయడం తెలిసిందే. బీజేపీ కార్యాలయంలో గురువారం రాత్రి ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో.. పార్టీ ముఖ్యనేతలు డాక్టర్ కె.లక్ష్మణ్, ఈటల రాజేందర్, ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, ఎన్.రామచంద్రరావు, చంద్రశేఖర్ తివారీ, గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, దుగ్యాల ప్రదీప్‌కుమార్ పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలి నార్సింగి మున్సిపాలిటీ 17వ వార్డు కౌన్సిలర్ ఉషారాణి

**నార్సింగి, డైలీ రిపోర్ట్ :** పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాంలని నార్సింగి మున్సిపాలిటీ 17వ వార్డు కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా గురువారం 17వ వార్డులో మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సమాజిక బాధ్యతగా తీసుకోవాలని కోరారు. మొక్కలు నాటడంతో పాటు నాటిన ప్రతి ఒక్క సంరక్షించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మొక్కలు నాటే కార్యక్రమం మన భవిష్యత్తుకు సంబంధించిందని, ఎక్కడ ఖాళీ స్థలం ఉన్న మొక్కలను పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సూపర్‌వైజర్ జనార్ధన్‌రెడ్డి, మహిళలు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## కర్ధనూరులో సచితాహి సేవ ప్రోగ్రాం




పటాన్ చెరువు,సెప్టెంబర్ 26(డైలీ రిపోర్ట్): కర్దనూర్ గ్రామంలో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జరిగే సచితాహి సేవ ప్రోగ్రాం తెల్లాపూర్ మున్సిపల్ నుండి రోజువారీగా ప్రతిరోజు ప్రతి వార్డు కార్యాలయాల వద్ద రోజుకో ప్రోగ్రాం చేయడం జరుగుతుంది. గురువారం కర్దనూరు గ్రామంలో కొత్తగా కలిసిన తెల్లాపూర్ మున్సిపాలిటీ నుండి కమిషనర్ మరియు ఆఫీస్ టీం కలిసి కార్దనూర్ గ్రామంలో గవర్నమెంట్ స్కూల్ లో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసిన కార్దనూరు మాజీ సర్పంచ్ ఎర్ర భాగ్యలక్ష్మి సత్యనారాయణ మాజీ ఉపసర్పంచ్ వడ్డే కుమార్ మరియు వార్డ్ మెంబర్లు గ్రామ పెద్దలు కార్యదర్శి స్కూల్ టీచర్లు అంగన్వాడీ టీచర్లు మహిళా సంఘాలు ఆశ వర్కర్ అందరూకలిసి గురువారం సెప్టెంబర్ 26న స్కూల్లో కల్చరల్ ప్రోగ్రామ్ విజయవంతం చేశారు.

# సింగరేణిలో 'వర్చువల్ రియాలిటీ'!

### బొగ్గు తవ్వకాలపై సాధ్యాసాధ్యాలనుపరిశీలించాలన్నడిప్యూటీ సీఎం

### లాస్‌వేగాస్‌లోయంత్ర పనితీరును పరిశీలించిన భట్టి



హైదరాబాద్: కార్మికుల రక్షణ దృష్ట్యా సింగరేణి ప్రస్తుత, భవిష్యత్ గనుల్లో వర్చువల్ రియాలిటీ సాంకేతికతతో బొగ్గు తవ్వకాలు జరిపేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. అమెరికాలోని లాస్‌వేగాస్‌లో జరుగుతున్న అంతర్జాతీయ గనుల ప్రదర్శన (మైనెక్స్)-2024లో భాగంగా ఏర్పాటైన స్టాల్స్‌ను గురువారం ఆయన సందర్శించారు. శాండ్విక్ కంపెనీ స్టాల్‌లో అత్యాధునిక కంటిన్యూయస్ మైనర్ యంత్రంతోపాటు వర్చువల్ రియాలిటీ మైనింగ్ టెక్నాలజీని పరిశీలించారు. వర్చువల్ రియాలిటీ ద్వారా గని లోపల పరిస్థితుల్ని వెలుపలి నుంచి ప్రత్యక్షంగా చూస్తూ యంత్రాలను నడపొచ్చని కంపెనీ నిర్వాహకులు వివరించారు. యంత్రాల ఆపరేటర్లకు శిక్షణ ఇచ్చేందుకు ఇవి బాగా ఉపయోగపడతాయని తెలిపారు. గని లోపలికి యంత్రాన్ని పంపించి వెలుపల నుంచే వాటిని ఆపరేట్ చేస్తూ బొగ్గు తవ్వొచ్చని చెప్పారు. భట్టి విక్రమార్క స్వయంగా వర్చువల్ రియాలిటీ సాంకేతికతతో పనిచేసే యంత్రానికి సంబంధించిన హెడ్‌గేర్‌ను ధరించి దాని పనితీరును పరిశీలించారు. ఈ పరిజ్ఞానం అద్భుతంగా పనిచేస్తోందని, కార్మికులకు చిన్న ప్రమాదం జరగకుండా బొగ్గు ఉత్పత్తి చేయొచ్చని అభిప్రాయపడ్డారు. అమెరికాలోని నేవడ, అరిజోన రాష్ట్రాల మధ్య ఉన్న హూవర్ డ్యామ్ జలవిద్యుత్ కేంద్రాన్ని భట్టి విక్రమార్క సందర్శించారు. అక్కడి నీటి వినియోగం, రక్షణ చర్యలు ఆచరించదగినవని ప్రశంసించారు. ఫెడరల్ గవర్నమెంట్ అధికా రులు ఆయనకు ప్రాజెక్టు గురించి వివరించారు. 17 జనరేటర్ యూనిట్ల ద్వారా 2,080 మెగావాట్ల జలవిద్యుత్ ఉత్పత్తి అవుతుందని, తద్వారా మూడు రాష్ట్రాల విద్యుత్ అవసరాలను తీరుస్తుందని అధికారులు తెలిపారు. ఈ ప్రాంతంలోని మూడు ప్రధాన పట్టణాల్లో ఉన్న 80 లక్షల మంది ప్రజల మంచినీటి అవసరాలతోపాటు సాగునీటి అవసరాలను కూడా హూవర్ డ్యామ్ తీరుస్తుందన్నారు. ఏటా 80 లక్షల మంది పర్యాటకులు దీన్ని సందర్శిస్తారని పేర్కొన్నారు.

Printed And Published By Bakka Ravinder,on Behalf of Daily Report Publications And broadcasting News, Sangareddy Municipality, Ganesh Nagar HNo 3-11/ Sangareddy District Telangana state , Editor. B. shirisha print code TELTEL.2019/082422 , Cell 8501919707